




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 08, అక్టోబర్ 2025


# నగరాభివృద్దే లక్ష్యం

## మంత్రి తుమ్మల




2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో:** ఖమ్మం నగరం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరం 46 వ డివిజన్ లో సీసీ రోడ్డు సైడ్ డ్రైన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పన ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. పార్టీలు, కక్ష్యలు కార్పణ్యాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా ఖమ్మం నగరంలో ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు కలిసి మెలసి అన్నదమ్ముల్లా ఖమ్మం ప్రజానీకం ఉండాలని సూచించారు. రాజకీయ వేదింపులు అక్రమ కేసులు లేకుండా  లా అండ్ ఆర్డర్ రహదారులు విస్తరణకు ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు ఉండవన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం మొదలు పెట్టినపుడు నన్ను విమర్శించారు.

# ఏటీసీ కేంద్రాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో కీలకం

## ఏటీసీ కేంద్రాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)**– కొత్తగూడెంలోని రుద్రంపూర్, మణుగూరు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు.

2 లో..

## స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ

# సత్తా చాటాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా



2 లో..

**ఆళ్లపల్లి సూర్య మేజర్ న్యూస్)**– ఆళ్లపల్లి మండలంలో వివిధ పార్టీల నుండి సిపిఐలో భారీగా చేరికలు జరిగాయి. శేషగిరి భవన్‌లో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.

# గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో :** గర్భధారణకు ముందు మరియు గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర రావు, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.



# గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో రోగనిర్ధారణ పద్ధతుల నిషేధ చట్టం కట్టుదిట్టంగా అమలు



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఫర్టిలిటీ సెంటర్ లలో చికిత్సకు అయ్యే ఖర్చు నియంత్రణ, రేట్ కార్డు ప్రదర్శన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రసూతి ఆసుపత్రిలో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్ పై బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. చిన్నపిల్లల దత్తత కోసం సమాజంలో భారీ డిమాండ్ ఉందని, అనవసరంగా పిల్లలను చంపే సంస్కృతి పోవాలని, పుట్టిన తర్వాత దత్తత ఇచ్చేందుకు గల అవకాశాల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని స్కానింగ్ కేంద్రాలు ఎక్కడైనా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 946 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని, జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల అనుమతి జారీ చేసే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో లిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర రావు మాట్లాడుతూ పి.సి.పి.ఎన్.డి.టి. క్రింద నమోదు చేసే కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా అవసరమైన ఆధారాలు సేకరించాలని అన్నారు. సమావేశంలో లిపోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పోలీస్ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కేసు నమోదు చేసే సమయంలో వీడియో రికార్డింగ్ సాక్ష్యాలతో పట్టుకోవాలని అన్నారు. గతంలో తప్పులు జరిగిన ఆసుపత్రులు మరో పేరుతో నడిపించే అవకాశం ఉందని, అటువంటి వాటిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ పీవో లు డా. చందు నాయక్, డా. సి. బిందు శ్రీ, డా. డి. రామారావు, డా. పి. వెంకట రమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శంకర్, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. ఎస్. రెహానా బేగం, డా. ఎస్. మంగళ, డా. జి. అపర్ణ, జాగృతి ఎన్జీవో ఎం. కుముదిని, డిసిపివో టి. విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటిడిఏలో ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి వేడుకలు



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనే లక్ష్యంగా గిరిజన జాతి కోసం, నిజాం ప్రభుత్వము అరాచకాలకు వ్యతిరేకముగా సమరశీల పోరాటాలే చరణ్యం అని ఉద్యమ పోరాటాలు చేపట్టి జాతి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు కొమరం భీమ్ అని భద్రాచలం ఐపిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం ఎందు అమరవీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనముగా నివాళు లు అర్పించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ గిరిజన గోండితెగకు చెందిన కొమరం చిన్ను, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ తాలూకా, సంకెపల్లి గ్రామంలో జన్మించాడని, కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని, అడవిని జీవనోపాధిగా చేసుకొని, నిజాం అధికారాలను న్యాయస్థానాలు, చట్టాల అక్రమ దోపిడి పై నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్, భూమి, అడవి, నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించాడని, ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమరం భీం జల్ జంగల్ జమీన్ నినాదానికి ప్రతికగా నిలిచిపోయాడని ఆయన పేర్కొన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయములో భాగం అని నినాదిస్తూ, 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీమ్ నిజాం సర్కారు గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని, 15 ఏళ్ల వయసులో అటవీక శాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం భీమ్ కుటుంబం కెరమెరి ప్రాంతంలోని సుర్దాపూర్ కు వలస వెళ్లిందని, సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతని హతమార్చి అస్సాం వెళ్లిపోయాడని, ఐదేళ్లపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కెరమెరి గ్రామానికి చేరుకున్నాడని, నిజాం నవాబు పశు వుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్క తాటిపై నడిపించి ఉద్యమం సాగించాడని, భీమ్ కు కుడి భుజంగా



కొమరం సూరు, వెడ్మా రాము బిమ్ కు సహచరుడిగా ఉన్నాడని, నిజాం సైన్యం మీద, అటవీ సిబ్బంది పైన కొమరం భీమ్ కొదమ సింహంలా గర్జించాడని, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం భీమ్ స్థావరాలను సైన్యం చుట్టూముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27న అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయూజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీం వీరమరణం పొందాడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎస్ ఓ భాస్కర్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి రాజారావు, ఏసీఎంవో రమేష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్దే లక్ష్యం

అదే బై పాస్ ఖమ్మం నగరానికి కీలకంగా మారిందని గుర్తు చేశారు. పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి పేదల సొంతింటి కల సాకారం చేస్తాం అన్నారు. సీఎం రేవంత్ పాలనలో ఖమ్మం నగరానికి మహాదర్శ పట్ట నుందని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి ఖమ్మం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, కమ్మర్తపు మురళి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటాలి

మండలంలోని పాతూరు గ్రామపంచాయతీ అనంతోగు గ్రామపంచాయతీ నుండి భారీగా సుమారు 30 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరారుపాతూరు గ్రామానికి చెందిన సనప సీతారాములు,గొగ్గెల రాజేందర్ సమక్షంలో 15 కుటుంబాలు, అనంతోగు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామంలో 15 కుటుంబాలు జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య జిల్లా నాయకులు గొగ్గెల కృష్ణ,మండల కార్యదర్శి కొమరంహనుమంతరావు, మండల నాయకులు వజ్జ పగడయ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు. తదనంతరం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆళ్లపల్లి మండల ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానం వెలకట్టలేనిదని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆళ్లపల్లి మండలంలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని భారత దేశ స్వాతంత్ర పోరాటంలో అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి వెలకట్టలేదని కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలు తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారని వారి రక్త తర్పణలతోటే భారత దేశ స్వాతంత్రం లభించింది తెలంగాణకు విముక్తి లభించిందని ఆ తర్వాత తెలంగాణ మలిదశ పోరాటంలో సంపూర్ణంగా సిపిఐ పార్టీ మద్దతిచ్చి పోరాటాలు చేసి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వంద సంవత్సరాల ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలతో నిలబడిందని ఇంత చరిత్ర ఏ పార్టీకి లేదని అధికారంలో ఉంటే పార్టీలో నిలబడతాయి లేకపోతే కాలగర్భంలో కలిసిపోయే పార్టీలే మన ముందు కనపడుతున్నాయి. కానీ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలలో ఎటువంటి అధికారం లేకపోయినా ఎన్నో ప్రభుత్వాలను తట్టుకొని పోరాటాలు చేసి ఉద్యమాల ఊపిరిగా ఉన్నది కనుకనే ఇంకా ప్రజలు అభిమానిస్తున్నారు.. ఆదరిస్తున్నారు..అని అన్నారు. ఇంత ఘనమైన పార్టీలో మనమందరం ఉన్నందుకు గర్వపడుతున్నామని ఏ పార్టీకి అదిరేది బెదిరేది లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పూనెం సూర్యనారాయణ, నవీన్ అబ్బయ్య, కల్తి భద్రం, ప్రభాకర్, గొగ్గెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో కీలకం

ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి, ల్యాబ్ ఏర్పాట్లు, పరికరాల సరఫరా, విద్యార్థుల శిక్షణ కోసం ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల స్థితిని విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాలు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏ టి సి కేంద్రాల ద్వారా సాంకేతిక శిక్షణ పొందిన యువత తక్షణ ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని, స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడతాయని స్పష్టంచేశారు. రుద్రంపూర్ ఏటీసీ కేంద్రంలో నిర్మాణ పనులు, ల్యాబ్ పరికరాల ఏర్పాటు, విద్యార్థుల శిక్షణ సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. మణుగూరు కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ ఏర్పాటు, కంప్యూటర్ మరియు సిమ్యులేషన్ పరికరాల సరఫరా, శిక్షణ కోసం ప్రణాళికలను అధికారులు వివరించారు. కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను పనులు వేగవంతం చేయాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో ఏవైనా ఆలస్యాలు జరగకుండా, సమన్వయంతో ముందుకు సాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు . అవసరమైన సవరణలు తక్షణమే చేయాలని, కేంద్రాలు విద్యార్థుల శిక్షణ కోసం పూర్తిగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామవరం ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపల్

# కొమరం భీమ్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**-టిపిజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య**



భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)-కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజనుల హక్కుల కోసం గిరిజన యువతి,యువలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, టిపిజిఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలకేంద్రంలో ములకపాడు సెంటర్‌లో టిపిజిఎస్ నేతృత్వంలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆదివాసి పోరాట వీరుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం నిర్వహించిన కొమరం భీమ్ 85వ వర్ధంతి సభకు టి ఏ జి ఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించి గిరిజన జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జోడేఘాట్ అనే ప్రాంతంలో 1940 సంవత్సరంలో నిజం నవాబు ప్రభుత్వం కొమరం భీమ్‌ను అతి దారుణంగా హత్య చేసిందని ఆయన గుర్తు చేశారు. జల్,జంగిల్, జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. నిజం నవాబ్ ప్రభుత్వ అరా చ కాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, అన్యాయాలకు దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ జాతిని చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి నిజాం పై వీరోచిత పోరాటాలు చేసిన గొప్ప మహనీయుడన్నారు.ఆదివాసీ జాతి కోసం, భవిష్యత్తులో కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాలలో స్వయం పాలన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలను చైతన్యవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు నిర్ణయాధికారం కలిగి, పాలకులుగా ఆదివాసీలే ఉండాలని కొమరం భీమ్ చేసిన పోరాట ఫలితమేనేడు ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగం అందించిన హక్కులు, ఫలాలు అని తెలియజేశారు.కొమరం భీమ్ ఆశయ సాధన కోసం గిరిజన జాతి యావత్ కలిసి పోరాటం చేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, కొమరం చంటి, మడకం జోగారావు, సోయం కృష్ణమూర్తి, నరసింహారావు, చిట్టిబాబు, సోందే ఎర్రయ్య,కుర్సం ముద్ద రాజు, కుర్సం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా పొద్దుటూరి నాగేశ్వరరావు

**-హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఆర్యవైశ్య సమితి**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య మహాసభ ఇల్లందు మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావుకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి జిల్లా ఇంచార్జిగా పదవి లభించింది. ఈ నేపథ్యంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జిగా నాగన్నను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ఎంతో కృషిచేస్తున్న పొద్దుటూరి నాగేశ్వరరావుకు రాష్ట్రస్థాయిలో ఎంతో కీలకమైన ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జిగా పదవీ బాధ్యతలు లభించడం పట్ల జిల్లా ఆర్యవైశ్యులు, ఇల్లందు పట్టణ పురప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తనను నమ్మి తనకు జిల్లాస్థాయిలో ఎంతో ప్రాధాన్యం ఉన్న పదవి బాధ్యతలను అప్పగించడం చాలా సంతోషంగా ఉందని ఈ విషయంలో తనను నమ్మి నావెంట ఉన్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా పొద్దుటూరి నాగేశ్వరరావు అన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలను తూచాతప్పకుండా పాటించి నూరుశాతం న్యాయం చేసేలా పనిచేస్తానని అదేవిధంగా జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా ఆర్యవైశ్యుల అభ్యున్నతి, సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడి తనకు అప్పగించిన పదవికి వన్నెతెచ్చేలా కృషిచేస్తానని పొద్దుటూరి నాగేశ్వరరావు(నాగన్న) పేర్కొన్నారు. పొద్దుటూరి నాగేశ్వరరావుకు జిల్లాస్థాయిలో కీలకపదవి లభించిన నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

**-ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ**




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-**ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ 85వ వర్ధంతిని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు పట్టణ, మండల ముఖ్యనాయకులు పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావులు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్దగల కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్రావులు మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ అని, 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిన యోధుడు కొమరం భీమ్ అని వారు కొనియాడారు. కొండకోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహస్వప్నంగా మారిన పోరాటయోధుడు కొమురం భీం అని గుర్తుచేసుకున్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమరం భీమ్ అని స్వయంపాలన అస్తిత్వ ఉద్యమాలకు వేగుచుక్క కొమరం భీమ్ అని వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు, మండల మహిళా విభాగం వడ్డేపల్లి రాజేశ్వరి, సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కొంటూ రవికాంత్, ఎస్కె గాజి, మసూద్ రబ్, పట్టణ నాయకులు సామల రవితేజ, సంద ప్రవీణ్, దుంపటి కృష్ణ, వర రమేష్, బజారు సత్యనారాయణ, మండల నాయకులు ముస్తఫా, సదరం మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట పట్టణంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తూర్పు బజార్‌లోని వాల్మీకి దేవాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన జెండా ఆవిష్కరించి, మహర్షి వాల్మీకి విగ్రహానికి పుష్పార్చన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవ జీవితానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపించిన ధర్మమార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. వాల్మీకి బోధనలు సమాజంలో నైతిక విలువలను పెంపొందిస్తాయని భావ వ్యక్తం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కూడా వాల్మీకి జయంతి జరిగింది. కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బంది పుష్పమాలలు సమర్పించి వాల్మీకి జయంతిని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీను, నల్లబోతుల శ్రీను,పాపారావు, వెంకటరమణ, నాగేశ్వరరావు, నాగరాజు,గుజ్జుల ఆనంద్, గుజ్జుల వెంకటేష్, బొనాసి రాము,సురేష్ మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందులో ఖవాలీ ప్రోగ్రాం



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)- హజరత్ హౌస్-ఏ-ఆజాం దస్తగీర్ సాహెబ్ (ర.హ) గ్యార్నీ షరీఫ్ సందర్భంగా ఈనెల 11 రాత్రి 8 .30 గంటలకు ఖమ్మం రోడ్డు లోని లలితా పురం గ్రామ సమీప మామిడి తోటలో ఖవాలి ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని ఎస్ కే వై వెజిటబుల్ మార్కెట్ వారు తెలిపారు. ఈ ఖవాలి ఢిల్లీ కి చెందిన నుస్రత్ అలీ జహనాకార్ పార్టీ వారిచే నిర్వహించబడునని తెలిపారు. కాబట్టి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు

**-ఎర్రగుంట పిహెచ్సి ని సందర్శించిన**
**-జిల్లా వైద్య- ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి...**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీహెచ్సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరాధిసి, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలే కీలక పాత్ర పోషించాలని, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన అన్ని వైద్య సేవలపై దృష్టి సారించాలని, రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలను గుర్తించి నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించాలన్నారు. గర్భిణీ స్త్రీలందరికీ సికిల్ సెల్ పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు డ్రై డే కార్యక్రమాలు సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయని గర్భిణీ స్త్రీలకు సాధారణ కాన్పులు పై అవగాహన కల్పించాలన్నారు. ఆమె వెంట పీహెచ్సీ వైద్యురాలు ప్రియాంక, తన్మై, సిహెచ్ఓ సోమ్లా నాయక్, వాణి, సిబ్బంది ఎస్తర్ రాణి, ప్రకాష్ రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 08, అక్టోబర్ 2025

# బలం ఉన్న స్థానాల్లో సిపిఎం పోటీ

**-కలిసి వచ్చే వారితో సర్దుబాట్లు..**
**-పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ యంత్రాంగం పనిచేయాలి..**
**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్..**



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని బలం ఉన్న ప్రతిచోట కచ్చితంగా సిపిఐఎం పోటీ చేస్తుందని పోటీలో ఉన్న పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పనిచేయాలని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక చంద్రరావు భవనంలో ఎం.బి. నర్సారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గతంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పనిచేసిన సిపిఐఎం ప్రతినిధులు నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించాలని ఏ ఒక్క అవినీతి మరక లేకుండా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో నిజమైన స్వచ్ఛమైన ప్రజా పాలన అందించేందుకు సిపిఎం పార్టీ కలిసి వచ్చే లౌకిక శక్తులను కలుపుకొని ముందుకెళ్తుందని ఆయన తెలిపారు.ఎవరితో పొత్తులున్నా లేకున్నా పార్టీ సంస్థాగతంగా బలమున్న ప్రతిచోట అభ్యర్థులను నిలబెడుతుందని ఆయా అభ్యర్థుల గెలుపుకి పార్టీ యంత్రాంగం నిరంతరాయంగా కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థలలో మతతత్వ పార్టీలకు చోటునివ్వద్దని ఆయన కోరారు. స్థానిక సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న సిపిఎం అభ్యర్థులను ఈ ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు. ఐదు సంవత్సరాలపాటు మన తలరాత నిర్ణయించే అమూల్యమైన ఓటుని కులానికో, మతానికో ప్రాంతానికో ముడిపెట్టి అమ్ముకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఎస్డిపి రోజ్, నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, సంద్ర భూపేంద్ర, ఎస్ అజయ్ కుమార్, పాల్గొన్నారు.

## చిరంజీవి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్, గాంధీనగర్ కు చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు తాపీ మేస్త్రి సంఘ అధ్యక్షుడు చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, చిరంజీవి పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు.వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబ్జి, ఏఐవైఎఫ్ నాయకుడు కోడూరి నగేష్, నీలాద్రి, వెంకట్, విజయ్, జగన్, వేణు, తరుణ్, ఉపేందర్, కోటేష్, ప్రవీణ్, సిపిఐ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# గవాయిపై దాడి చేసిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)**-భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై షూ విసిరి ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.బహుజన సంఘాల కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై జరిగిన దాడి భారతదేశ 140 కోట్ల మంది ప్రజలపై మరియు భారత రాజ్యాంగంపై దాడి అని కావాలని ప్రధాన న్యాయమూర్తి పై దాడికి కుట్రచేశారని ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో పౌర సమాజం ఏకధాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని రాజ్యాంగ శక్తులను రక్షించుకుంటామని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బాలశౌరి,జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసపాటి శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి అంతోటినాగేశ్వరరావు, ఐఎల్‌పిఏ అధ్యక్షులు గోపికృష్ణ పౌర హక్కుల సంఘం నాయకులు ఉపేందర్ మారుపాక రమేష్ సాదిక్ పాషా అడ్వకేట్లు భానుప్రియ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ గౌని నాగేశ్వరరావు ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సంజీవ్ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ ప్రభాకర్ అంకినీడు ప్రసాద్ మహిళా నాయకులు మేదిని లక్ష్మి,దంసలపూడి భాస్కర్,బామ్ సేఫ్ నాయకులు సాగర్,బండి పల్లి కిరణ్,శివ,కొప్పుల రమేష్,సురేందర్‌లి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టాలి

**– జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా**




మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్నికలు సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల్లో ఓట్లు అడగడం కోసం ఇంటిముందుకు వచ్చినప్పుడు ప్రజలు కాంగ్రెస్ మోసాలను ప్రశ్నించాలన్నారు. ఎన్నడూలేని విధంగా యూరియా కొరతతో రైతన్నల ఆశలు అడియాశలు అయ్యాయని, యూరియా కొరత ఏర్పడటంతో రైతులు వేసినటువంటి వివిధ రకాల పంటల్లో యూరియా అందక దిగుబడి క్షీణించిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, పార్టీ నాయకులు ఎడ్ల శ్రీను,వట్టం రాంబాబు,అడప అప్పారావు,యూసఫ్ షరీఫ్ యాదగిరి గౌడ్, ప్రభుదాస్, అక్కి నరసింహారావు, వేల్పుల సురేష్, గువ్వ రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో వాల్మీకి జయంతి వేడుకలు



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్) -రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి వాల్మీకి జయంతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జియం వి.కృష్ణయ్య వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి మన భారతభూమి అని ఈతరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ఎంతో అవసరమని తద్వారా మనం కూడా స్ఫూర్తిని పొందివారి మార్గంలో ప్రయాణించడం వలన మనం అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు. వాల్మీకి ఓ మహనీయుడు అని హిందువుగా జన్మించిన ప్రతిఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శకావ్యం రామాయణం అని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఆశ్వయుజ శుద్ధపౌర్ణమి నాడు వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఏదేమైనా వాల్మీకి జీవితం లోకానికే ఆదర్శమని సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన మహర్షి వాల్మీకి అని జీఎం కొనియాడారు. సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమన్ని పండుగగా జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో డీజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, క్వాలిటీ మేనేజర్ కే.రామదాస్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, సీనియర్ పిఓ వి.అజయ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు వ్యాసరచన



ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రేంజర్ జస్వంత్ ప్రసాద్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి వ్యాసరచన నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు అటవీశాఖ అధికారులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ భాస్కర్, శరత్, నీలమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశం

**-హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు**



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)- మండల పరిధిలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పొదేం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ లుగా గ్రామాల నుంచి పోటీ చేయదలచిన నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను పార్టీకి సమర్పించాలని సూచించారు.సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం పార్టీ అధిష్టానం బాధ్యత అని తెలియజేసారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 08 అక్టోబర్ 2025

## స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలి.....

### -లింగాల కమల్ రాజు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**





చింతకాని మండలంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చింతకాని మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని అభ్యర్థుల ఎంపి కపై కసరత్తు చేయాలని తెలి పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవ గాహన తెలుపుతూ ప్రచారం నిర్వహి ంచాలని గ్రామసా ్థయిలో నాయక త్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు రైతు నాయకులు మంకేన రమేష్ మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ రైతు నాయకులు గడ్డం శ్రీను సొసైటీ చైర్మన్ తాత ప్రసాద్ సర్పంచుల సంఘం అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు బండి రామారావు యువజన నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్ సామినేని అప్పారావు మాజీ సర్పంచ్ చట్ల సురేష్ యువజన నాయకులు కోపూరి నవీన్ నమవరం మాజీ సర్పంచ్ కొండలు శిలర్ సాహెబ్ కోడుమూరు పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు ప్రొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు రంగారావు లచ్చ గుడెం గ్రామ శాఖ గురిజాల కృష్ణయ్య తదితర చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా నారపోగు రాణి ...

### – తెదేపా జిల్లా నాయకులు కేతినేని హరీష్ వెల్లడి ...

**తల్లాడ అక్టోబర్ 07సూర్య మేజర్ న్యూస్:**



తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ నుండి కేతినేని హరీష్ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసిగా నారపోగు రాణి ,

కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి: జిల్లా నాయకులు కేతినేని హరిచంద్ర.తెలుగుదేశం ఎన్నికల సన్నాహ కసమావేశం నిర్వహించారు రానున్న స్థానిక ఎన్నికలకు టిడిపి పార్టీ నాయ కత్వం సంసిద్ధం కావాలని తెలుగ ుదేశం పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరిచంద్ర పిలుపుని



చ్చారు.తల్లాడ మండలంలో కేతినేని థియేటర్ ఆవరణలో మండల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు టిడిపి నాయకత్వం సంసిద్ధం కావాలని,అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకుగ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ నుండి తల్లాడ జెడ్పిటిసి ఎస్సి కావటంతో బిల్లుపాడు గ్రామం నుండి నారపోగు రాణి కి అవకాశం ఇవ్వాలని తెలుగు తమ్ముళ్లు , ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు,టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్న రామారావు, నారపోగు ప్రసాద్,గొడ్ల. వెంకటరత్నం,పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్,టెంట్ సురేష్ బాబు,మండల నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదవి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి.

### -జిలా అడిషినల్ డి.సి.పి బి.రామానుజం

### -నిరుపేద విద్యార్థికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చే ఆర్థిక సాయం

**ఖమ్మం, సూర్య బ్యూరో**



పట్టుదలతో చదవి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని జిల్లా అడిషినల్ డి సి పి (ఆడ్మీన్) బి రామానుజం అభిలాషించారు.మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లోఖమ్మం నగరంలో బురాన్ పురంకు చెంది చెనైలో ఇంజనీరింగ్ విద్య చదువుతున్న నిరుపేద విద్యార్థి పండింట్ జయంత్ బహుదూర్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అందించిన రూ.20 వేల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నతస్థాయికి వెళ్ళీ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని,దానికోసం రాత్రింబవళ్ళు కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా హితువు పలికారు.తండ్రికి క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఆర్థికంగా చితికిపోయి ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విద్యను మధ్యలో నిలిపివేయాల్సిన పరిస్థితి ఉత్పన్నం కావడంతో దాతల సహాయంతో ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ కొనసాగింపుకే జయంత్ అనే విద్యార్థి తన చదువు మధ్యలో అగిపోకుండా చేయూత ఇవ్వాలని చేసిన విజ్ఞప్తి మేరకు ఖమ్మం నగరానికి చెందిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య వెంటనే స్పందించి మానవతాదృక్పథంతో ఒక విద్యార్థి చదువు అర్థాంతరంగా అగిపోవోద్దనే ఉద్దేశ్యంతో సహాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా అడిషినల్ డిసిపి బి రామానుజం ట్రస్ట్ చైర్మన్ పుల్లయ్యను అభిన ందించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, పోలీస్ శాఖ రిటైర్డ్ ఏ వో ,జిల్లా పెన్షనర్ల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలకై నెలకు వెయ్యికోట్లు కేటాయించాలి

### -ఎస్జిపిఏటి డిమాండ్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లిప్తవైఖరి శోచనీయమని, నెలకు వెయ్యికోట్లు కేటాయించి పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు చేయాలని ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం నాడు కృషి భవన్లో ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మేరిఏసుపాదం, పరిశ పుల్లయ్యలు పెన్షనర్ల సమస్యలపై మాట్లాడారు.మార్చి 2024 నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లు తమకు రావలసిన ఉద్యోగవిరమణ బకాయిలు రానందుక ఆర్థికంగా అష్టకష్టాలు పడుతున్నారని, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ చెప్పలేమని మేరిఏసుపాదం చెప్పారు. ఉద్యోగ విరమణ బకాయిలు రాక పలువురు పెన్షనర్లుతనువు చాలించారని, ఉద్యమం ఉధృతం కాక ముందే పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని మేరిఏసుపాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.దశాబ్దాలపాటు వివిధ హోదాలలో



సమాజానికి విశిష్ట సేవలు చేసి ఎంతో గౌరవం సంపాదించిన వేలాది పెన్షనర్ల బకాయిల చెల్లింపుల పట్ల ప్రభుత్వం నిర్లిప్త వైఖరి శోచనీయమని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.ప్రజా ప్రభుత్వం లో సీనియర్ సిటిజన్లు అయిన పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని, ప్రతినెలా కనీసం వెయ్యి కోట్లు పెన్షనర్ల బకాయిలకై కేటాయించి చెల్లింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) డిమాండ్ చేస్తున్నట్టు సంఘ జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.రానున్న కాలంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సంసిద్ధం కావాలని ఎస్జిపిఏటి అధ్యక్షులు పరిశప ుల్లయ్య పెన్ష నర్లను కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయ లరవికుమార్,ఆర్థిక కార్యదర్శి గుర్రాలశ్రీనివాసరావు, ఊడుగు వెఃకటేశ్వర్లు, తాడి అంజలి, లక్ష్మీసుజాత,అన్నమ్మ, ప్రసాదరావు, సుధా కర్, కృష్ణారావు, వీరభద్రరావు, నాగరాజు, మహ్మద్ హుస్సేన్, మధుసూ దన రెడ్డి,భద్రయ్య, కిషన్రావు, వెంకటేశ్వర్లు, నారాయణ పాల్గొన్నారు.

## రావులపెంట వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు..

### -ఆర్థిక సహాయం అందించిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ ఖమ్మంకు జిల్లానాయకులు

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**



సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన రావులపెంట వెంక న్న ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కొక్కిరేణి గ్రామంలోని దశదిన కార్యక్రమాలకు హాజరైన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారు వెంకన్న కు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు రావులపెంట వెంకన్న ఒక బాబు పాప ఉన్నారు వారి సతీమణిని ఓదార్చిన కమిటీవారు పిల్లల చదువుల విషయంలో తగిన సహాయం అందిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు దరిపల్లి విద్యా సంస్థల అధినేత డాఎం దరిపల్లి కిరణ్ మరియు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ శాలివాహన ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు సయుక్త కార్యదర్శి గుమ్మిడెల్లి సైదారావు యూత్ అధ్యక్షులు రాచర్ల రాజు వరికొల్లు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకుడు లోక్యా నాయక్ మృతి...

### -నివాళులర్పించిన నున్నా

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం పంచాయతీ పరిధిలోని చిన్నతండా గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బాణోత్ లోక్యా నాయక్ (90) అనారోగ్యంతో బాధప డుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు.లోక్యా నాయక్ మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల సంజీవరెడ్డి,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ సందర్శించి లోక్యా నాయక్ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య,ఐదుగురు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.లోక్యా నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,మండల నాయకులకు పొన్నెకంటి సంగయ్య,తోట పెద వెంకటరెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,నందిగామ పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,భూక్య నాగేశ్వరరావు,ఏటుకూరి ప్రసాదరావు,కస్తల అంటోనీ,మోరబోయిన పుల్లయ్య,నందిగామ నాగరాజు ఉన్నారు.

# ఓట్ల చోరీపై సంతకాల సేకరణ ముమ్మరం చేయండి

**–జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**–కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఓట్ల దొంగలు గద్దె దిగండి అనే ఉద్యమం పిలుపు లో భాగంగా ఓట్ల చోరీపై సంతకాల సేకరణకు కాంగ్రెస్ నాయకులు నడుం బిగించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఓట్ల చోరీపై సంతకాల సేకరణ చేపట్టాలని కోరారు. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కుపై ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు కుట్ర పన్నడమే బిజెపి చేసే అతిపెద్ద పని అని ఆరోపించారు. ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ చేపట్టారని అన్నారు. ఏడాది కిందట చేపట్టాల్సిన ఈ సవరణ ప్రక్రియ ను ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని ఉద్దేశపూర్వకంగా ఇప్పుడు చేపట్టారని విమర్శించారు ఎన్నికల కమిషన్ తనకున్న రాజ్యాంగ ప్రతిపత్తిని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అక్రమాలను ఎండగట్టి ప్రజాభిప్రాయ సేకరణకు సంతకాలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో ఖమ్మం ప్రత్యేకత ను మరోసారి నిరూపించాలని అన్నారు. అంసెబ్లీ ఎన్నికల్లో పది కి పది సీట్లు ఎలా అయితే సాధించామో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అన్ని పంచాయతీలను కాంగ్రెస్ కే దక్కేలా పని చేయాలని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ



కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్, దగ్గుల రఘు పతి రెడ్డి, చావ వేణు, కందిమల్ల వీరబాబు, వేముల కృష్ణప్రసాద్, మండల కాంగ్రెస్ అద్యక్షులు వడ్డే నారాయణరావు, కళ్ళెం వెంకటరెడ్డి, భూ క్యా బాలాజి నాయక్, సూరంశెట్టి కిషోర్, కొమ్మినేని రమేష్ బాబు, గాలి దుర్గారావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేం ద్ర, తలారి చంద్రప్రకాష్, కాపా సుధాకర్, కాసర చంద్రశేఖర్ రెడ్డి, మిరి యాల రమణ గుప్త, ఎదునూరి సీతారాములు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఉపాధ్యక్షులుగా బండారు.నరేష్

**–అంచలంచెలుగా గుర్తింపు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా బండారు నరేష్ ని అధిష్టానం ఎంపిక చేశారు. కొనిజర్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్,కురుమ సంఘం విద్య కమిటీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న బండారు నరేష్ పార్టీకి చేసిన సేవను గుర్తిస్తూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ఉత్తర్వులు జారీ చేశారు. బండారు నరేష్ బీజేపీ పార్టీ సభ్యత్వం పొందిన నాటినుండి నేటి వరకు కూడా పార్టీ విధేయుడుగా పనిచేస్తూ గ్రామ శాఖ నుండి పనిచేసిన తనను గుర్తించి ఆ పార్టీ జిల్లా నాయకత్వం క్రియ శీలక బాధ్యతలు అప్పగించారు. బిజెపి పార్టీమండల అధ్యక్షులుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసినాడు. గ్రామ గ్రామాన తను పార్టీ పునాదులు వేస్తూ మండలంలోని 27 గ్రామపంచాయతీలో కార్యకర్తలను ఏర్పాటు చేశారు. పార్టీ విధేయుడుగా పని చేస్తున్న తనను ఆనాడు ఉన్న జిల్లా పార్టీ అధ్యక్షులు వైరా నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. తను బిజెపి పార్టీలో పనిచేస్తూ పలు అసెంబ్లీ ఎన్నికల్లో క్రియసీలకంగా వ్యవహరించి పార్టీ గైడ్లెన్స్ ప్రకారం పని చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న నాటినుండి గ్రామ శాఖ మండల శాఖ, నియోజకవర్గస్థాయి ఇన్చార్జిగా పనిచేస్తూ తనను జిల్లా పార్టీ కార్యదర్శిగా గత కొంతకాల%శీ%గా సేవలందించాడు. ఇదే క్రమంలో పార్టీ తన సేవలను ఉపయోగించుకునేందుకు ప్రస్తుతం విద్యావంతుడైన పార్టీ నమ్మకస్తుడుగా ఉన్న నరేష్ నీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం తనపై ఉన్న నమ్మకం పార్టీ విధేయత నిబద్ధత అన్ని తనకే నిదర్శనం అని చెప్పగానే చెప్పవచ్చు. ఈ సందర్భంగా బండరు నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు బాధ్యత ఇచ్చిన జిల్లా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల ఇన్చార్జ్ పొంగిలేటి సుధాకర్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకం తో వైరా నియోజకవర్గ లోనే సముచిత స్థానం కల్పించారని ఆయన పేర్కొన్నారు. శక్తి వంచన లేకుండా జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నరేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం లేదని ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంతవరకు అమలు కాలేదని ఎద్దవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు బిజెపి పార్టీపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సట్టా నిబంధనల ప్రకారం పెట్టిన బిల్లుపై కేంద్రం గానీ రాష్ట్రపతి గవర్నర్ కూడా ఎగువ దిగువ సభల్లో కూడా ఇది ఆమోదం కావాలన్న సంగతి ప్రభుత్వ పాలవకులకు తెలియదా అని మండిపడ్డారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం అందరిని కలుపుకొని కృషి చేస్తామని తెలిపారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మండల జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కబడ్డీ ఎం జె పి బోనకల్ కళాశాల విద్యార్థి సాయి కిరణ్ ఎంపిక

**బోనకల్లు సూర్య (మేజర్ న్యూస్):**



బోనకల్ కళాశాల విద్యార్థి మధిర మండలం కృష్ణాపురం లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర కళాశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడకు పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపాల్ సుష్మ (డి సి ఓ) మాట్లాడుతూ కళాశాల విద్యార్థి అన్ని రంగాలలో తమ ప్రతిభ తో ముందుండి ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థిని అభినందించారు విద్యార్థి అభిరుచులను పరిగణలోకి తీసుకొని వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్స్ జి రవి పి వెంకటేశ్వర్లు జతెలిపారు

## కామేపల్లి ఎస్ఐగా పోడిశెట్టి శ్రీకాంత్ నియామకం!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి ఎస్సైగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పోలిశెట్టి శ్రీకాంత్ నియమితు లయ్యారు కామేపల్లిలో పనిచేసిన ఎస్ఐబి సాయికుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయినారు

## మధిర మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**– ఆది కవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కమిషనర్ సంపత్ కుమార్**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

రామాయణ రచయిత మహాకవి వాల్మీకి జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా దేశమంతటా, ఆలయాల్లో, వాల్మీకి ఆశ్రమాలలో, సామూహికంగా పూజలు, ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహిస్తుంటారు. వాల్మీకి మహర్షి జీవితం లో మార్పు, భక్తి, ధర్మబలాన్ని సూచించే రోజు ఈ రోజు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సంఎత్ కుమార్ వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమనీ, జ్ఞానం, మార్గదర్శిత్వానికి ప్రతీక అని ప్రశంసించారు. వాల్మీకి రామాయణ ద్వారా సంపూర్ణ జీవితాన్ని నిర్మల ధర్మబోధతో ప్రజలకు అందించారని,ప్రజలు ఈ రోజున వాల్మీకి జీవిత గాథనూ, ఆయన సందేశాన్ని ఇతరులకు పంచుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. వాల్మీకి మహర్షి జీవితాన్ని, ఆయన రచనలను, ధర్మబోధను స్మరించుకోవడమే ప్రతి సంవత్సరం జరుపుకునే ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ , హెల్త్ అసిస్టెంట్ రేవతి, వార్డు ఆఫీసర్లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ట్రైనింగు అధికారిని



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఇటీవల ప్రకటించిన గ్రూప్ –1 లో ఫలితాల్లో అధికారిగా ఎంఎకయి, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా కేటాయించబడిన సాయిశ్రీజ, శిక్షణ లో భాగంగా ఖమ్మం జిల్లాకు వచ్చిన సందర్భంగా, మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి వున్నారు.

# బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నేతల ఫైర్..

-అభివృద్ధి సంక్షేమం కనిపించట్లేదా..?
-ఎమ్మెల్యేని, ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదు
- సండ్ర వ్యాఖ్యలను ఖండించిన నేతలు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే ప్రజలు.
- విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....
పదేళ్ల అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇవ్వలేని వాళ్ళు నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ హెచ్చరించింది. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యపై, బిఆర్ఎస్ పార్టీ పై పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. పెనుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నేత సోమరాజు సీతారామరావు అధ్యక్షతన సప్తపది ఫంక్షన్ హాల్ నందు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన బిఆర్ఎస్ మండల పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కాంగ్రెస్ ప్రభుత్వం పై విధానాలపై విమర్శలు చేశారని ఆరోపిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామరావు, పంది వెంకటేశ్వర్లు, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, మేక తోటి కాంతయ్య, మాలోతు రాధాకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే సండ్ర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బాకీల కార్డు అంటూ బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి టూరిస్ట్ నాయకులకు కనపడటం లేదని ఎద్దేవా చేశారు. పదేళ్ల అధికారంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమి చేయలేదని విమర్శించారు. పది సంవత్సరాల పాలనలో చేయనిది కేవలం రెండు సంవత్సరాలలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చారని అన్నారు. లోటు బడ్జెట్లో రేవంత్ ప్రభుత్వం సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కేవలం ఈ రెండు సంవత్సరంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మానుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, సన్న బియ్యం, రుణమాఫీ, రైతులకు బోనస్ వంటి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు మీకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. ప్రజలు చైతన్యవంతులని అందుకే మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చో పెట్టారని విమర్శించారు.

స్థానిక ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని మరోసారి బిఆర్ఎస్ పార్టీకి బంగపాటు ఖాయమని హెచ్చరించారు. 15 సంవత్సరాలగా ఎమ్మెల్యేగా చేసిన మీరు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే సండ్ర హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామా రావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, గూడూరు మాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, అలుగోజు స్వామి, కావిటి సత్యనారాయణ, ఈడ కమలాకర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, బుక్య ప్రసాద్, వంకాయలపాటి పవన్, ఆ చంటి శ్రీను, దూదిపాళ్ల ప్రసాద్, కర్రి కమలాకర్, దొంతు మాధవరావు, భేలోతు సురేష్ నాయక్, మల్లెల రాజా, వేముల కృష్ణయ్య, చిలక బత్తుల చెన్నారావు, గోదా చెన్నారావు, కొప్పుల వెంకటేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరెడ్డి, గద్దె శ్రీను, పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు బానోతు లోక్య మృతి

- నివాళులర్పించిన భాగం, దండి, మౌలానా



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న తండాకు చెందిన బానోతు లోక్య (95) అనారోగ్యంతో ఇంటివద్ద మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య అయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో నాలుగో కుమారుడు బానోతు రామకోటి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా సమితి సభ్యుడిగా క్రియాశీలకంగా కొనసాగుతున్నాడు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, బానోతు గద్ద, పాల్తియా శ్రీను, రామ్మూర్తి , జగన్, శాఖ కార్యదర్శి ధరావత్ కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా నాయకుడు మామిండ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు, వైరా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకురాలు చంద్రావతి, మాజీ ఆర్డిఓ పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్: టౌన్ ఏసీపీ రమణమూర్తి



ఖమ్మం (సూర్య బ్యూరో):
రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని టౌన్ ఏసీపీ రమణమూర్తి రౌడీషీటర్లను హెచ్చరించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు, చెడు ప్రవర్తన కల్గిన వారిని ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా.. వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకో వడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదుచేస్తామ న్నారు.గతంలో ఆసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్టీసీకి ఒక్కరోజే ఆదాయం రూ.37,95,470...

-ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
దసరా పర్వదినం సందర్భంగా సత్తుపల్లి డిపోకు ఒక్కరోజు 6వ తేది సోమవారం నాడు రూ.37,95,470 ఆదాయం వచ్చిందని డీఎం ఊటుకూరి సునీత తెలిపారు. గతంలో రాఖీ రోజు రూ.32లక్షలు, గతేదాది దసరా రోజు రూ.34లక్షలు ఆదాయం రాగా ఈసారి అధిగమించామని చెప్పారు. 20 అదనపు సర్వీసులను నడిపించామని, ఆరోజు 1.6 ఆక్యూపెన్సీ రేషియో సాధించామని, అదేవిధంగా 67.80 ఈ పి కె సాధించినట్లు పేర్కొన్నారు. 55,977 కిలో మీటర్లు మేర బస్సులు రాక పోకలు సాగించామన్నారు. ఇద ంతా డిపో ఉద్యోగులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడంతోనే సాధ్యమైందని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో గేట్ వద్ద ఉద్యోగుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, ఎంఎఫ్ ఎస్.సాహితీ, ఏడీసీలు, సూపర్ వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలి

-నెంబర్ లేకుండా పేర్లు రాయొద్దు
-వైరా ఎస్సై పుష్పాల రామారావు



వైరా సూర్య టౌన్ న్యూస్
వాహనాల నెంబర్ ప్లేట్లపై తప్పనిసరిగా వాహన నెంబర్ ఉండాలని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనానికి ముందు వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ పై వాహన నెంబరు తప్పకుండా ఉండాలి అని అన్నారు. అలా కాకుండా వాహన లకు వెనుక నెంబర్ ప్లేట్ పై వాహన నెంబర్ కనిపించకుండా పేర్లు రాస్తే అలాంటి వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక వాహనానికి ఆ బండి నెంబర్ ప్లేట్ చాలా ముఖ్యమని కానీ ఇటీవల కాలంలో కొందరు నెంబర్ ప్లేట్లపై నెంబర్ లేకుండా పేర్లు రాస్తున్నారని అలా రాయటం వాహన నిబంధన ప్రకారం చట్ట విరుద్ధమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనానికి తప్పనిసరిగా ముందు వెనక నెంబర్ ప్లేట్ పై నెంబర్ కలిగి ఉండాలి .అదేవిధంగా వాహనానికి మించిన సైలెన్సర్లు పెట్టి శబ్దాలు చేయొద్దని సూచించారు, ఎవరైనా వెళ్లేటప్పుడు అతి వేగంగా డ్రైవింగ్ చేస్తూ సైలెన్సర్ శబ్దాలు చేస్తే అలాంటి వారి వివరాలను బండ్ల నెంబర్లను పోలీసులకు అందించాలని సూచించారు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ,ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్స్ లేకుండా నెంబర్ వేయకుండా వెనుక పేర్లు రాసుకున్న వాహనాలు పట్టుబడితే అటువంటి వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై రామారావు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

## - అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. మంగళ వారం ఆయన కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా, ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాధితులకు అండగా ఉండి, ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంచేలా ప్రతి



ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను సమీక్షించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి, అక్కడి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ ప్రతాప్, 3టౌన్ సీఐ శివప్రసాద్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు తదితర పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీపీ విష్ణుమూర్తి పార్థివ దేహానికి పలువురు ప్రముఖుల నివాళి

**-భౌతిక కాయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, డిఎస్పి అబ్దుల్ రహమాన్**
**-పూలమాల వేసి సంతాపం తెలిపిన ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్,సాంబశివరావు**
**-నివాళులర్పించిన పోలీస్ విభాగంలో వివిధ శాఖల అధికారులు**
**-అధికారిక లాంఛనాలతో విష్ణుమూర్తి అంతిమ యాత్ర**
**-అంతిమ యాత్రలో తండ్రి పాడేమోసిన కుమార్తెలు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో డీఎస్పీగా పనిచేస్తున్న ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి ఆదివారం గుండెపోటుతో హైదరాబాద్ లోని తన నివాస ంలో మరణిం చారు.విష్ణుమూర్తి పార్థివ దేహాన్ని సోమవారం రాత్రి ఆయన స్వస్థలమైన జూలూరుపాడు మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలోని ఆయన నివాసానికి తరలించారు.గుండెపోటుతో మరణి ంచిన విష్ణుమూర్తి పార్థివదేహాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం విష్ణుమూర్తి కుటుంబ సభ్యులను ఎస్పీ రోహిత్ రాజ్ పరామర్శించి ప్రగాడ సాను భూతిని తెలిపారు. ఏసీపి విష్ణుమూర్తి భౌతికకాయాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖ లొ ఎస్ఐ గా బాధ్యతల్లో చేరిన విష్ణుమూర్తి అంచలంచెలుగా ఎదిగి ఏసీపీ స్థాయికి చేరారని పేర్కొన్నారు. ఉద్యోగ విధుల్లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ విష్ణుమూర్తి వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసే వ్యక్తని అన్నారు. వృత్తి పట్ల నిబద్దత కలిగిన వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని



పేర్కొన్నారు.విష్ణుమూర్తి భౌతిక కాయానికి పోలీస్ అధికార లాంఛ నాలతో వీడ్కోలు పలికారు. అంతిమ యాత్రలొ విష్ణుమూర్తి కుమార్తె లు తండ్రి పాడెను మోసారు.అంతిమయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.విష్ణుమూర్తి భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, పోలీస్ శాఖలోని వివిధ విభాగాలపై అధికారులు కాజీపేట రైల్వే డిఎస్పి కృపాకర్, ఖమ్మం ఎసిపి రామానుజం, సత్తుపల్లి ఏసీపీ రఘు, జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి, మణికొండ సిఐ పుల్యాల కిషన్, పోలీస్ ఇంటిలిజెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య,సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగరావు, బిఆర్ఎస్ మండల నాయకులు, సోసైటీ మాజీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోతు మంగిలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, టిడిపి మండల అధ్యక్షుడు కోటం రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తగరం నరసింహారావు,జిల్లా నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, చెంగల గురునాథం, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మంద రంజిత్ కుమార్, నవతన్, మద్దెల శివకుమార్, మండల నాయకులు తిరపతి, విరస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో అభ్యర్థులను గెలిపించాలి...

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
అధిష్టానం సూచించిన అభ్యర్థులను అందరి సమన్వయంతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపీటీసీ- జెడ్పీటీసీ ఆశావాహుల అభ్యర్థుల వివరాల సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 ఎంపీటీసీలు, జడ్పిటిసి అభ్యర్థుల వివరాలను సేకరించి అధిష్టానానికి పంపించడం జరుగుతుందని, అధిష్టానం సూచించిన



అభ్యర్థుల గెలుపు కోసం నాయకులందరూ సమన్వ యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ అభివృ ద్ధికి కష్టపడ్డ ప్రతి నాయకుడికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, మాజీ వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, జంగాల ఉమామహేశ్వరరావు, భారత రాం బాబు, పుచ్చకాయల నర్సారెడ్డి, భూపతి నరసింహారావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, 10 పంచాయతీల ఆశావాహులు, కార్యకర్తలు, అబి .మానులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి...

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాకవి వాల్మీకిఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# వారసత్వ మా భూములను సాగు చేయకుండా,అడ్డుకుంటున్నారు

**-గిరిజన రైతులు కుటుంబాలు**
**-రెండు సంవత్సరాల నుండి మా భూములను సాగు చేయలేక పోతున్నాము**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి,అక్టోబర్ 7)సింగరేణి మండలం కోమట్లగూడెం గ్రామం లోని వారసత్వంలో భూ ముల గొడవల కారణంగా వారసత్వంగా తమకు సంక్రమించిన భూములలో సాగు చేయకుండా అడ్డుపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన ఈసాల కృష్ణయ్య కుటుంబ సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ కోడును వెలిబుచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మా బంధువైన ఈసాల వెంకన్న మా సొంత భూములలో స్వతంత్రంగా వ్యవసాయం చేసుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. రాజకీయంగా,ఆర్థికంగా బలంగా ఉన్న అతను మా భూములను బలవంతంగా లాక్కనే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.ఈనెల రెండవ తేదీన మా సొంత చేనులో గేదెలను మేపుతుండగా ఈసాల వెంకన్న,అతని కుమారులు ఉదయ్,చిన్న కుమారుడు కలిసి కృష్ణయ్య,కోటమ్మ, రజితలపై విచక్షణ రహితంగా దాడి చేశారని విలపించారు.ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఈసాల వెంకన్న అతని కుమారులతో మాకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులను వేడు కున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వారి బంధువులు చిరంజీవి, ఈసాల ఎర్రయ్య,విజయ, బాయమ్మ,ఉమా,రమా పాల్గొన్నారు.

# జడ్పీటీసీ పీఠం ఎవరికి దక్కెనో...!

-రేసులో అంజిని,శంకర్, రాధాకృష్ణ

-అరడజన్ మంది ఆశవాహుల జాబితా

-బీ ఫారాల కోసం ముఖ్య నేతల తో మంతనాలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సానిక సంస్థల పోరు స్పీడందుకుంది... సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాల కోసం అధికార పార్టీలో ఆశావహులు జాబితా శాంతాడంత పెరుగుతుంది. ముఖ్యంగా 6 డజను మంది రేసులో ఉన్నట్లు సమాచారం.ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు బీఫారం కోసం ముఖ్య నాయకులతో మంతనాలు చేస్తున్నారు. పాలకొండపల్లి జడ్పిటిసి బీసీ రిజర్వేషన్ కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఆశిస్తున్నారు. తాము ఎంతో కాలం నుండి సేవలు అందిస్తున్నామని తమకు బీఫారం ఇవ్వాలని ముఖ్య నాయకులను ఆశావహులు స్వయంగా కలిసి వేడుకుంటున్నారు. మరోపక్క గ్రామాల్లోకి వెళ్లి ఆయా పార్టీలకు చెందిన స్థానిక నాయకులను కలిసి తమ అభ్యర్థత్వంకు మద్దతును కోరుతున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు భారీగా పోటీ పడుతున్నారు.గెలుపు గుర్రాలనే రంగంలోకి దింపాలని నేతలు భావిస్తున్నారు.ఈ విషయంలో గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు సేకరిస్తున్నారు. నేలకొండపల్లి మండలం ఎంపీపీ జడ్పీటీసీ పీఠాలు బీసీలకు కేటాయించడంలో బీసీ నేతలు కృషి కోసం వారి ప్రయత్నాలు ప్రారంభించారు.ఎంపీటీసీ స్థానాలకు మెజార్టీ స్థానాలు గెలుచుకొని ఎంపీపీ పీఠమును మరియు జడ్పిటిసి కుర్చీని దక్కించుకోవాలని పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు.జడ్పిటిసి రేసులో కాంగ్రెస్లో అరడజను మంది నేలకొండపల్లి జడ్పిటిసి స్థానమును బీసీ జనరల్ స్థానం కావడంతో బీసీ సంఘం నాయకులు అధికార పార్టీకి చెందిన నేతలు పోటీపడుతున్నారు. ముఖ్యంగా నేలకొండపల్లికి చెందిన యూత్ కాంగ్రెస్ సంఘం నాయకులు అధికార పార్టీకి చెందిన నేతలు పోటీపడుతున్నారు. ముఖ్యంగా నేలకొండపల్లికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని తన ను అభ్యర్థిగా పరిశీలించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు.అదేవిధంగా మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మరియు ప్రస్తుతం నేలకొండపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైస శంకర్ లు రేసులో ఉన్నట్టు తెలుస్తుంది.అదేవిధంగా ఓ రిటైర్డ్ టీచర్ అభ్యర్థత్వం ను కూడా పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. మరి కొంతమంది బిసి నాయకులు వారి లాబీయింగ్ తో పావులు కదుపుతున్నట్టు తెలుస్తుంది. టెన్షన్....టికెట్లు...ఒకపక్క హైకోర్టు తీర్పు ఏమి ఇస్తుందని టెన్షన్ గా ఉండగా...

మరో పక్క తీర్పు సంగతి దేవుడెరుగు... నాకు టిక్కెట్ వస్తే చాలు అంటూ నాయకులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే పలువురు నాయకుల గ్రామాలలో ప్రచారం చేయడంతో పాటు నాయకుల ఆశీస్సులు తీసుకుంటున్నారు. అధిష్టానం మాత్రం రహస్యంగా ఆశావహుల గురించి వివరాలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తుంది. సర్వేల సుందరితో గ్రామాలలో ఉత్కంఠ నెలకొంది.అసలు ఎన్నికలపై బుధవారం హైకోర్టు తీర్పు ఎలా ఉంటుంది.ముందుగా తాత్కాలిక బ్రేక్ పడుతుందా అనే టెన్షన్ నెలకొంది. అదేవిధంగా జడ్పిటిసి టికెట్ పీఠం కైవసం కోసం నాయకులు రహస్యవంతనాలు జరుపుతున్నారు.వీరిలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు ఎవరికి అందుతాయో వేసి చూడాల్సిందే మరి.

# ప్రతి గడపలో బిజెపి నినాదం ప్రతిధ్వనించాలి

-ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యం

-కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి

-బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

"భారతీయ జనతా పార్టీ నినాదం ప్రతి గడపలో ప్రతిధ్వనించాలి... ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపాలి" అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితమైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్ఠత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడపగడపలో ఉండాలని చెప్పారు. "బిజెపి ఎక్కడుంది అని ప్రశ్నించే వారికి ఇప్పుడు సమాధానం ఒక్కటే %-% ప్రతి గడపలో బిజెపి ఉంది. ప్రతి ఇంటిలో మోడీ ఆలోచనలే మారుమ్రోగాలి" అని ఆయన ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రోజుకు కనీసం 14 గంటలు పార్టీ కోసం కేటాయించాలి, గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు ప్రతి ఓటరుతో సంబంధం పెంచుకోవాలి అని చెప్పారు.ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను బలంగా ప్రస్తావించారు. "ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. హామీలు ఇచ్చి ఆచరణలో విఫలమైంది. కానీ బిజెపి ఇచ్చిన మాట వృథా కాదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతోంది. ప్రజలకు ఈ సత్యం తెలియజేయడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత" అని ఆయన అన్నారు. "ఎన్నిక ఏదైనా %-% అది గ్రామపంచాయతి అయినా, మున్సిపల్ ఎన్నిక అయినా లేదా పార్లమెంట్ అయినా %-% విజయం మాత్రం మనదే కావాలి. ఓటు శాతం కంటే విశ్వాస శాతం పెరగాలి. ప్రజల మనసుల్లో బిజెపి విశ్వాసాన్ని నింపాలి. క్రమశిక్షణ, కృషి, కృతనిశ్చయం %-% ఇవే మన పార్టీ బలం. మనం పాదాలమీద నిలబడి పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించగలుగుతాం" అని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కమిటీ నాయకులు తమ పరిధిలోని శక్తికేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి వాటిని బలోపేతం చేయాలని సూచించారు. "ప్రజలకు ఉన్న సమస్యలను క్రమం తప్పకుండా గుర్తించండి, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించండి. సమస్య పరిష్కారమే మన పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం పెంచే మార్గం" అని చెప్పారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో బిజెపి పోటీ ఖాయం అని వెల్లడించారు. "ఎవరెవరు ఎక్కడ పోటీ చేయాలనుకుంటున్నారో వివరాలను వెంటనే పంపించండి. అర్హులైన వారికి తగిన అవకాశాలు ఇవ్వబడతాయి. ప్రతి స్థానంలో గెలవడం లక్ష్యంగా ముందుకెళ్లాలి" అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. నూతనంగా నియమితమైన కార్యవర్గ సభ్యులు పార్టీ పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లా అధ్యక్షుడి మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, నలగట్టు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతీ అధికారి రాజకీయాలకు దూరంగా ఉండండి

-ఎన్నికల కోడ్ లో ఉన్నాం...అప్రమతంగా ఉండాలి

-నామినేషన్ల పత్రాల పై ఎవరూ కూడ భాగస్వామ్యులు కావద్దు

-ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఎన్నికల సమయంలో ప్రతీ అధికారి కూడ రాజకీయా లకు దూరంగా ఉండాలని ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం వివిధ శాఖల అధికారులకు అవగాహాన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున్న ఏ అధికారి కూడ ఏ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడవద్దని సూచించారు.గ్రామాలలో జరిగే రాజకీయ నాయకులు ఉన్న చోట కు వెళ్లి రాజకీయాలు మాట్లాడటం వలన కోడ్ ఉల్లంఘన తో పాటు, తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ సమయంలో ఎవరి పత్రాలు మీద కూడా మీరు రాసే సాహసం చేయవద్దని సూచించారు. ఎక్కడ కూడా భాగస్వామ్యులు కావద్దని సూచించారు. ఎన్నికల ఖర్చు పొదుపుగా వాడాలని సూచించారు. ఎన్నికలను సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ వి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో.యం. యర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ, ఏఓ.ఎం.రాధ, రిసోర్స్ పర్సన్ పెద్ది జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పోటీ చేస్తున్నది

-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీ టీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వేసిన విషయం అందరికీ తెలిసినదే. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పరిధిలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, రఘునాథపాలెం మండలాలలో పార్టీ నిర్మాణం ఉన్న గ్రామాలలో పోటీ చేస్తుందని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ పరిషత్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దళారులు, పెత్తందారులు, డబ్బులు వెదజల్లి ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటును సరుకుగా మార్చి ఓటుకు నోటు అనే పద్ధతిని ప్రవేశపెట్టి ప్రజల ఓట్లను కొనుగోలు చేసి గ్రామాలపై ఆధిపత్యం చలాయించాలని చూస్తున్నారన్నారు. దొరపాలన కొనసాగించిన టిఆర్ఎస్ పార్టీ, వాగ్దానాలు అమలు చేయలేని, అసమర్ధ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ తమ దళారులను, తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రజల పైకి ఉసిగొలిపి గ్రామీణ ప్రాంతాలపై దౌర్జన్య పూరితంగా అధికారం కోసం ఆరాటపడుతున్నారన్నారు. అనేక తప్పుడు మార్గాలను అనుసరించి ఏ విధంగానైనా పంచాయితీలను గెలుచుకొని ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు నిజాయితీపరులైన కమ్యూనిస్టుల పక్షాన నిలవాల న్నారు. ప్రగతిశీల శక్తులు, విప్లవ పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ బలపరచాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పోటీ చేయడానికి స్థానిక కమిటీలను అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్, పి మోహన్ రావు, షేక్ సుబహాన్, వివి రావు, వై జానకి, టి మురళి, కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాసిం ఖాన్, జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5, 6 దశలలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేటీపీస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర రావు ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర రావు ప్రసంగిస్తూ ఆనాడు వాల్మీకి వంటి మహార్శులు సర్వసంఘ పరిత్యాగం చేసి అడవులలో ఖఠోరమైన తపస్సులు ఆచరించి గొప్ప జ్ఞానాన్ని సమూపార్జించి మానవ కళ్యాణం కోసం ఎన్నో గ్రంధాలను, కావ్యాలను మనకు అందించటం జరిగినదన్నారు. అలాగే ఎన్నో వేల ఏళ్ల క్రితమే వారు విశ్వ రహస్యాలను, ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం కొంతవరకు మనకు అందించటం జరిగినదని వివరించటం జరిగినది. అలాగే వారి జీవితాలను మనమందరం ఆదర్శంగా తీసుకొని యోగా, ధ్యానం ఏకాగ్రతల వంటి గొప్ప విషయాలను అలవరచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు శివరాం రెడ్డి, సత్యనారాయణ, ధర్మారావు, కృష్ణ, మోక్షవీర్, డివై.సి.సి.ఏ రామా రావు, ఎస్పిఎఫ్ ఆర్ఐ డి. కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ,ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో ఘనంగా శబరిస్మృతి యాత్ర



**–భారీ ఎత్తున గిరిజన భక్తులు రామభక్తులు దర్శించుకున్న వైనం**

భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానము ఆధ్వర్యంలో రాములో రికి సపర్యలు చేసిన భక్తురాలు శబరి స్మృతి యాత్ర ఆలయం అధికారులు ఘనంగా నిర్వహించారు. శబరి చిత్రపటంతో గిరిజన సంప్రదాయాలతో తప్పులు మేళాల తో రామనామ సంకీర్తనల మధ్య ఆలయం చుట్టూ గిరి ప్రదర్శనలు చేశారు. ఈ నేపథ్యంలో రామాలయ ప్రాంగణంలో ఉన్న అపరబక్తాగ్రేషులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వకాలంలో శబరి స్వామివారికి పెట్టె అటవీ పలాపుష్పాలు సేకరించి స్వామివారికి నైవేద్యం గిరిజన రామ భక్తులు సమర్పించారు. పోకల దమ్మక్క సేవయాత్ర ఏ విధముగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అదేవిధంగా రంగ రంగ వైభవంగా శబరి స్మృతి యాత్రను దేవస్థానం అధికారులు నిర్వహించారు. శబరి స్మృతి యాత్రలో భాగంగా గిరిజన ఆదివాసీల భక్తులకు రామాలయం ఈవో కి దామోదర్ రావు ప్రయాణ సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. శబరిమృతి యాత్రలో రామాలయం టెంపుల్ ఈవో కె, దామోదర్ రావు, ఆదివాసి రామ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– పాలస్తీనా దేశంపై గత రెండు సంవత్సరాల నుండి అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను అపు చేయాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా గుండాల మండల కేంద్రంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు ముక్తి సత్యం, కొమరం సీతారాములు, గుంపిడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, వాగబోయిన రమేష్, గొల్లపల్లి రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అమెరికా అండతో మారనహెూమం సృష్టిస్తుందని, లక్షలాదిమంది పాలస్తీనా ప్రజలను పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. పాలస్తీనా ప్రజలుకు నిలవ నీడ లేక, తినడానికి ఆహారం లేక విలవిలలాడుతున్నారన్నారు. పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న దాడులను భారత ప్రభుత్వం ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యాసారపు వెంకన్న, పర్షిక రవి,ఈసం మంగన్న, ఇసం కృష్ణన్న, కల్తీ కృష్ణారావు,తెల్లం రాజు, బచ్చల రామయ్య, మోకాళ్ళ సమ్మయ్య, షాహిద్, అరెం రామారావు, వాగబోయిన బుచ్చయ్య, పూనెం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గావాయ్ పై దాడికి నిరసన

**–భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ విధులు భాహిస్కరణ.**



భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) – సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గావాయ్ పై దాడికి నిరసనగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్ట్ విధులు భాహిస్కరించారు. కోర్ట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గావాయ్ పై దాడి రాజ్యాంగం పై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇటువంటి సంఘటనలు మల్లి పునరావృతం కాకుండా బార్ కౌన్సిల్ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైద్యశాలను సందర్శించిన అడిషనల్ జిల్లా వైద్యాధికారి.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను అడిషనల్ జిల్లా వైద్యాధికారి సైదులు మంగళవారం సందర్శించినట్లు వైద్యాధికారి కందుల. దినేష్ తెలిపారు. ఆశాకార్యకర్తల సమావేశంలో జిల్లా వైద్య అధికారి మాట్లాడారు. గ్రామాలలో వచ్చే వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలో డెంగ్యూ జ్వరాలు తగ్గించడం గురించి, మలేరియా రాకుండా చేయడానికి తగు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,సులానగర్ పరిధిలో ఉన్న ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధికి మించి వైద్యం చేయరాదని సూచించారు. సులానగర్ వైద్యశాలలో ఆంటీ బేబీస్ వ్యాక్సిన్, ఆంటీ స్నేక్ వైన్స్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటాయి. మండల పరిధిలో అవసరమైన వ్యక్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.వెంకటేశ్వర్లు , సిహెచ్ఓ పార్వతి ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, చంద్రకళ, విజయ, వెంకటేశ్వర్లు, కౌసల్య, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని కండించాలి

**–సిజెఐ గవాయ్ దాడి ఘటన న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర**

**–దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి**

**–సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**

**–సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, గొనె మని, నాయకులు మర్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె ధర్మరాజు, గొనె సురేష్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకలు

### -బోడు గ్రామంలో అన్నదానం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని బోడు గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగావాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆ సంఘం నాయకులు మంగళవారం తెలిపారు.వాల్మీకి బోయ కులస్తులు పూజలు చేసి, వాల్మీకి మహర్షి గురించి పలువురు నాయకులు మాట్లాడారు.కులపెద్ద మీనుగు సురేష్,మురికి సత్యనారాయణ, క్యాగార్ల శ్రీనువాసు, హనుమంత్, మీనుగు జనార్ధన్, మురికి వెంకటయ్య, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు మురికి వెంకన్న,మురికి శ్రీనివాస్ ,మీనుగు మహేష్, సాయి, నల్లబోతుల సతీష్ ,మీనుగు సూర్యతేజ, మహిళలు గుజ్జుల వీర లక్ష్మి, మీనుగు నిర్మల, మురిక శ్రీలక్ష్మి, నల్లబోతల మల్లికా, మురికి అరుణ, బోగి భాగ్యలక్ష్మి, నల్లబోతుల తిరుపతమ్మ, ధనలక్ష్మి, క్యాగర్ల పద్మ, మీనుగు లక్ష్మి, పద్మ, అడప సాంబలక్ష్మి, ప్రశాంతి, వెంకటనర్స, చింతల అనసూర్య,మురికి లిఖిత, గొలుసు సుధీర్,గుజ్జుల అనంతలక్ష్మి, బింగ్గి రాంబాబు, కానిగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి భారత రాజ్యాంగాన్ని అవమానించడమే

### -సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



కొత్తగూడెంఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)- భారత న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై న్యాయవాది రాజేశ్ కిషోర్ చెప్పు విసిరి దాడి చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ దాడి దిగ్భ్రాంతికరమని, దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగానికి అనుగుణంగా న్యాయవ్యవస్థ, న్యాయమూర్తులు తీర్పులివ్వడం, వ్యాఖ్యానాలు చేసే వైఖరి ఉంటుందని తెలిపారు.మనువాద, మతోన్మాద, ఆధిపత్య ధోరణులకు, సనాతన ధర్మానికి, లేదా ఇతర మతాలకు అనుకూలమైన రీతిలో తీర్పులుండాలనే రెచ్చగొట్టే వైఖరి సరైందికాదని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న వైఖరి వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక శక్తులను అవమానించే ఘటన అని తెలిపారు. కుల అసమాతనలు, మతోన్మాద రాజకీయాలు, మూఢ విశ్వాసాన్ని పెంచి పోషించే విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తన నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలకు భయపడే సమస్య లేదంటూ ప్రధాన న్యాయమూర్తి చెప్పడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. కుల, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులన్నీ, సామాజిక న్యాయం కోరే, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే శక్తులన్నీ ఐక్యంగా నిలబడి పోరాడాల్సిన అవసరముందని పేర్కొన్నారు.ప్రజలు కూడా స్పందించి ఇలాంటి దాడులను సంఘటితంగా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం లో హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి,పి) కే.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిథులు పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, సంస్థ సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరమన్నారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయవాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాషం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం, వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ అధ్యక్షుడు టి.లక్ష్మిపతి గౌడ్,గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం(పర్సనల్) ఐఆర్,పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజే మురళీధర రావు, జిఎం(ఆర్, డి) ఎం.కనకయ్య, జిఎం(ఎఫ్, ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, సెక్రెటరీ(సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జిఎం ( ఐ, పిఎం) ఎం .శ్రీహరి, ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం( పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ,కార్పోరేట్లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు,ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన.



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ విజ్ఞప్తి మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పర్మిషన్ ఇవ్వగా, మంగళవారంనల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దికొండ రవికుమార్ ట్రెజరర్ లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వాసం రమేష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్, వైస్ ప్రెసిడెంట్ లు మీనా కుమారి, ప్రమీల, ఇ.కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు హెచ్. సత్యనారాయణ, బి .మారీశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏం స్వామినాథం, లేడీ రిప్రజెంటిటివ్ ఏం.యాద రమణ స్పోర్ట్స్ సెక్రటరీ సిద్దార్థ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## సనాతన ధర్మం పేరుతో న్యాయవ్యవస్థపై దాడి

### -భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ!



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘోర సంఘటనలో, ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండించింది.ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్, స్వేరోస్ అనుబంధ సంఘాలు నిరసన చేపట్టాయి ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదని భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మూలస్తంభాలపై, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.ఆ లాయర్ రాకేష్ కిశోర్ అనే వ్యక్తి, "సనాతన ధర్మం అవమానించబడింది" అనే పేరుతో షూ విసిరిన ఘటన, తన చర్యకు దేవుడే ప్రేరణ అని చెప్పిన వాఖ్యాలు భారత సమాజంలో విస్తరిస్తున్న తప్పుడు మతపరమైన ప్రేరేపణలగా భావిస్తున్నామన్నారు.ఇలాంటి హింసాత్మక చర్యలు మన దేశం గర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమన్యాయం, సౌభ్రాదుత్వం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయన్నారు.సనాతన ధర్మం అంటే సుప్రీమ్ కోర్టు వంటి ఉన్నత సంస్థలపై దాడి చేయడమా అని ప్రశ్నించారు.న్యాయస్థానాలు ప్రజల న్యాయ హక్కుల రక్షకులు వాటిపై దాడి అంటే ప్రజలపై దాడి చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో స్వారీ స్వార్థం అధ్యక్షుడు చిలకబత్తిని. వీరయ్య. జిల్లా అధ్యక్షుడు కేసరి రవీందర్.ఈసన్నపల్లి నాగరాజు, వి.నాగరాజు,రవి కిరణ్, కిషోర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, పడిగ సమ్మయ్య, ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 13 కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కండువాకప్పి సాధనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాయం వీరాభిమాని మండల నాయకులు వగలబోయిన సతీష్, సుతారి కృష్ణ పార్టీ నాయకురాలు కెక్కర్ల సునిత, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)–పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో "చండీహోమం" దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో మంగళవారం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉ త్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హోమంలో 22 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/- రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది. మంగళవారమును పురస్కరించుకుని నూతనంగా నిర్మాణం చేయబడిన అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలోని సుబ్రమణ్యేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకము, నీరాజనము, హారతి, తదితర పూజా కార్యక్రమములు అర్చకులచే నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి వారు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)– కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయములో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు.ముందుగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం,సి ఎండి ఎన్.బలరాం సూచనల మేరకు సింగరేణి వ్యాప్తముగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరమన్నారు. త్రేతాయుగంలో నివసించిన మహర్షి వాల్మీకి నారదుని నుండి రాముడి కథను నేర్చుకున్నాడని, అతని మార్గదర్శకత్వంలో, అతను రామాయణ ఇతిహాసం రాశాడని తెలిపారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామయణముగా మహా కావ్య రచన గావించిన ఋషి గా, సంస్కృత సాహిత్యములో పేరెన్నిక గల కవి అని,ఈయనను సంస్కృత సాహిత్యానికి ఆది కవిగా కూడా పిలుస్తారు అని, శ్లోకం అనే ప్రక్రియను వీరే కనుగొన్నారు అని, శ్రీరాముడు వంటి మహా పురుషుని జీవిత చరిత్రను మనవాళికి అందించిన మహాను బావుడిగా కొనియాడరని వివరించారు.ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 156.50 లక్షల టన్నులు, ఏప్రిల్.2025 నుండి ఈరోజుకు 71.64 లక్షల టన్నులను ఉత్పత్తి చేయవలసి ఉండగా 72.43 లక్షల టన్నులను ఉత్పత్తి చేసి 79 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉన్నామని ఈ ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు సహకరించిన ఉద్యోగులకు అధికారులకు అలాగే యూనియన్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఏఐటియూసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహాన్,ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంధి, ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)–కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజనుల హక్కుల కోసం గిరిజన యువతి,యువలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, టిఏజిఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలకేంద్రంలో ములకపాడు సెంటర్లో టిఏజిఎస్ నేతృత్వంలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆదివాసి పోరాట వీరుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం నిర్వహించిన కొమరం భీమ్ 85వ వర్ధంతి సభకు టి ఏ జి ఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించి గిరిజన జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జోడేఘాట్ అనే ప్రాంతంలో 1940 సంవత్సరంలో నిజం నవాబు ప్రభుత్వం కొమరం భీమ్ను అతి దారుణంగా హత్య చేసిందని ఆయన గుర్తు చేశారు. జల్,జంగిల్, జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. నిజం నవాబ్ ప్రభుత్వ అరా చ కాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, అన్యాయాలకు దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ జాతిని చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి నిజాం పై వీరోచిత పోరాటాలు చేసిన గొప్ప మహనీయుడన్నారు.ఆదివాసీ జాతి కోసం, భవిష్యత్తులో కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాలలో స్వయం పాలన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, గిరిజన గ్రామాలను చైతన్యవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు నిర్ణయాధికారం కలిగి, పాలకులుగా ఆదివాసీలే ఉండాలని కొమరం భీమ్ చేసిన పోరాట ఫలితమేనేడు ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగం అందించిన హక్కులు, ఫలాలు అని తెలియజేశారు.కొమరం భీమ్ ఆశయ సాధన కోసం గిరిజన జాతి యావత్ కలిసి పోరాటం చేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, కొమరం చంటి, మడకం జోగారావు, సోయం కృష్ణమూర్తి, నరసింహారావు, చిట్టిబాబు, సోందే ఎర్రయ్య,కుర్సం ముద్ద రాజు, కుర్సం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ అమలుకు సర్కులర్ విడుదల చేసిన యాజమాన్యం

**– హర్షం వ్యక్తం చేసిన టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి పెద్ద బోయిన సతీష్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– టియుసిఐ తో పాటు మిగతా అన్ని కార్మిక సంఘాలు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి ఒత్తిడి మేరకు సింగరేణి యాజమాన్యం సర్కులర్ విడుదల చేయడం శుభపరిణామామని, ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా కొత్తగూడెం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈ సేవలు కల్పిస్తున్నట్టుగా సర్కులర్ జారీ చేయడం స్వాగతించే అంశమన్నారు. ఇంకా సింగరేణిలో పండగ జాతీయ పండుగ సెలవులతో పాటు వారి వేతనాలు పెంచడానికిసింగరేణి యాజమాన్యం చొరవచూపి కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోజురోజుకు పెరుగుతున్న ధరలకు కనుగుణంగా వేతనాలు పెంచే విధంగా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల వేతనాలు పెంచే విషయంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

## నేడే ఉచిత వైద్య పరీక్షలు- పంచాయతీ సెక్రెటరీ



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి సూచనలతో నేడు విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఊపిరితిత్తులకు సంబంధించిన ఎక్స్రే ప్రోగ్రాం,రక్త పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ప్రజలందరూ ఈ సదవకాశమును వినియోగించుకొని మీ మీ ఆరోగ్యం నకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు

**–ఎర్రగుంట పిహెచ్సి ని సందర్శించిన**

**–జిల్లా వైద్య– ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి...**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీహెచ్సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరాధిసి, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. మండల వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలే కీలక పాత్ర పోషించాలని, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన అన్ని వైద్య సేవలపై దృష్టి సారించాలని, రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలను గుర్తించి నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించాలన్నారు. గర్భిణీ స్త్రీలందరికీ సికిల్ సెల్ పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు డ్రై డే కార్యక్రమాలు సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయని గర్భిణీ స్త్రీలకు సాధారణ కాన్పులు పై అవగాహన కల్పించాలన్నారు. ఆమె వెంట పీహెచ్సీ వైద్యురాలు ప్రియాంక, తన్మై, సిహెచ్ఓ సోమ్లా నాయక్, వాణి, సిబ్బంది ఎస్తర్ రాణి, ప్రకాష్ రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

